GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 230 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 13-02-2025 | పేజీలు : 3

## మూడో వన్డేలో భారత్ ఘన విజయం

### - 3-0తో సిరీస్ క్లీన్ స్వీప్



**టీ మీడియా, ఫిబ్రవరి 12, ఢిల్లీ :** స్వదేశంలో ఇంగ్లాండ్?తో వన్డే సిరీస్?ను టీమ్ఇండియా క్లీన్?స్వీప్ చేసింది. మూడు వన్డేల్లో భాగంగా బుధవారం జరిగిన ఆఖరి మ్యాచ్?లో భారత్ 142 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 357 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేదనలో ఇంగ్లాండ్ 34.2 ఓవర్లలో 214 పరుగులకే కుప్పకూలింది. టామ్ బంటన్ (38), గస్ అట్కిసన్ (38) మాత్రమే ఫర్వాలేదనిపించారు. భారత్? బౌలర్లలో అర్షదీప్, హర్షిత్ , హార్దిక్, అక్షర్ పటేల్ తలో 2, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ ఛేదనను ఇంగ్లాండ్ దీటుగా ప్రారంభించింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (23 పరుగులు), బెన్ డకెట్ (34 పరుగులు) దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించారు. 6 ఓవర్లలోనే జట్టు స్కోర్ 60 దాటింది. ఈ దశలో అర్షదీప్ సింగ్ భారత్?కు బ్రేక్ ఇచ్చాడు. 6.2 వద్ద డకెట్?ను ఔట్ చేశాడు. ఆ తర్వాత సాల్ట్?ను కూడా అర్షదీప్? పెవిలియన్ చేర్చాడు. కాసేపటికే స్వల్ప వ్యవధిలో టామ్ బంటన్, జో రూట్ (24), జాస్ బట్లర్ (6) ఔటయ్యారు.చివర్లో టీమ్ఇండియా బౌలర్లు చెలరేగి ఇంగ్లాండ్?కు ఛాన్స్ ఇవ్వలేదు. వరుసగా హ్యారీ బ్రూక్ (19), లివింగ్ స్టోన్ (9), ఆదిల్ రషీద్ (0), మార్క్ వుడ్ (9)ను పెలివియన్ చేర్చారు. ఆఖర్లో గస్ అట్కిసన్ (38 పరుగుల, 19 బంతుల్లో) పోరాడి ఓటమి అంతరాన్ని తగ్గించాడు. ఇక 34.2 ఓవర్ వద్ద అక్షర్ అతడి క్లీన్ బౌల్డ్ చేసి మ్యాచ్‌కు తెర దించాడు.

# ట్రంప్‌తో మోదీ మీటింగ్

- రెండు రోజుల అమెరికా పర్యటన
- చర్చకు హెచ్ 1 బి వీసాల అంశం



**టీ మీడియా, ఫిబ్రవరి 12, ఢిల్లీ :** అమెరికా అధ్యక్ష పగ్గాలను డొనాల్డ్ ట్రంప్ రెండోసారి చేపట్టిన తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశం వెళ్తున్నారు. ఈ పర్యటనలో సాంకేతికత, వాణిజ్యం, రక్షణ, ఇంధన, ప్రపంచ భద్రతా సవాళ్లు తదితర అంశాలపై ఇరుదేశాల మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా అధికారం చేపట్టిన తర్వాత వాణిజ్య యుద్ధానికి ట్రంప్ తెరలేపారు. చైనా ఉత్పత్తులపై 10 శాతం అదనపు సుంకాలు విధించారు. అమెరికాకు దిగుమతి అయ్యే స్టీల్, అల్యూమినియంపై 25 శాతం సుంకాలు విధించారు. స్టీల్, అల్యూమినియంను భారత్ కూడా అమెరికాకు ఎగుమతి చేస్తోందని సుంకాల ప్రభావం మన దేశంపైనా ఉంటుందని మాజీ దౌత్యవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్‌లోని చాబహార్ పోర్టుపై అమెరికా ఆంక్షలు కూడా మోదీ, ట్రంప్ మధ్య చర్చకు వచ్చే అవకాశం ఉంది. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకాలు విధించినట్లు మనం వార్తల్లో చూస్తున్నాం. ఈ రెండింటినీ భారత్ కూడా అమెరికాకు ఎగుమతి చేస్తోంది. ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు చాబహార్ పోర్టుపైనా ట్రంప్ ఆంక్షలు విధించారు. అది కూడా భారత్‌పై ప్రభావం చూపుతుంది. మధ్యఆసియా, అఫ్గానిస్థాన్, భారత్ మధ్య కనెక్టివిటీకి చాబహార్ పోర్టు ఎంతో కీలకం. ఇవన్నీ ట్రంప్‌తో మోదీ భేటీలో చర్చకు వస్తాయని నేను భావిస్తున్నాను అని అనిల్ త్రిగుణాయత్, మాజీ దౌత్యవేత్తఅన్నారు.

**అమెరికా-భారత్ వాణిజ్య సంబంధాలు**

భారత్-అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలే ట్రంప్-మోదీ మధ్య చర్చల్లో కీలక అంశం కానున్నాయి. గతంలో అమెరికా ఉత్పత్తులపై భారత్ అధిక సుంకాలు విధిస్తోంది అని ట్రంప్ ఆరోపించారు. అయితే మోదీ అమెరికా పర్యటనకు ముందే లగ్జరీ కార్లు, మోటారు సైకిళ్లు సహా కొన్ని దిగుమతులపై భారత్ టారిఫ్‌లు తగ్గించింది. మరిన్ని సుంకాలను విధిస్తానని ట్రంప్ చెబుతున్నారు. అది వాణిజ్య లోటు భర్తీ కోసం కాదు- అమెరికాకు ఆదాయాన్ని సృష్టించడానికి, సరిహద్దు పన్ను కోసం తనకు ఆదాయాన్ని సృష్టించుకోవడానికి. కాబట్టి అది రక్షణాత్మకమైనది. అదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ తనకు తాను రక్షించుకోవాలి. భారత్‌లో పరిశ్రమలను రక్షించుకోవాలి. అది సాధారణం. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల ప్రకారమే భారత్ నడుచుకుంటోంది

**కలిసికట్టుగా ఉగ్రవాద వ్యతిరేక పోరు**

ఇండో పసిఫిక్ ప్రాంతంలో భద్రత, ఉగ్రవాద వ్యతిరేక పోరుపై కూడా ట్రంప్-మోదీ మధ్య చర్చలు జరగనున్నాయి. తమ రక్షణ రంగ ఉత్పత్తులను కొనేలా భారత్‌పై అమెరికా ఒత్తిడి పెంచుతోంది. భారత్‌కు ఎఫ్-35 యుద్ధ విమానాలను అమ్మాలని చూస్తోంది. సంయుక్త సైనిక విన్యాసాలను మరింత విస్తరించాలని భారత్-అమెరికా భావిస్తున్నాయి. సాంకేతికత బదిలీ ఒప్పందాలపై చర్చించనున్నాయి. చైనా నుంచి ముప్పు పొంచి ఉన్న వేళ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని భారత్-అమెరికా యోచిస్తున్నాయి. ఒప్పందాలను కుదుర్చుకోవడంలో ట్రంప్ నేర్పరి. ట్రంప్ ప్రధాన లక్ష్యం సుంకాల ద్వారా భారత్‌పై ఒత్తిడి తీసుకురావడం. తద్వారా అమెరికాకు చెందిన మరిన్ని రక్షణ పరికరాలను భారత్ కొనుగోలు చేసేలా చేయడం. రానున్న ఆరు నుంచి 8 నెలల కాలంలో భారత్-అమెరికా మధ్య కొన్ని పెద్ద రక్షణ ఒప్పందాలు జరగనున్నాయని నేను భావిస్తున్నాను.(భాస్వతి ముఖర్జీ, మాజీ దౌత్యవేత్త0

**హెచ్1బీ వీసాలు**

అక్రమ వలసదారులు, హెచ్?1బీ వీసాల అంశం మోదీ-ట్రంప్ మధ్య చర్చల్లో మరో ప్రధాన అంశం కానుంది. అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించిన 100 మందికిపైగా భారతీయులను ఇటీవల సైనిక విమానంలో అమెరికా తిప్పి పంపింది. భారతీయులకు అమెరికా వీసాలను తగ్గించనుందని వార్తలు వినిపిస్తున్న వేళ అలాంటివి జరగకుండా ట్రంప్‌తో మోదీ చర్చించే అవకాశం ఉంది. హెచ్?1బీ వీసాలు, విద్యార్థి వీసాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రంప్‌తో మోదీ సంప్రదింపుల జరపవచ్చు. హెచ్1బీ వీసా అంశం భారత్‌కు చాలా ముఖ్యమైనది. అమెరికాలో అనేక భారతీయ సంస్థలు పని చేస్తున్నాయి. అమెరికా కంపెనీలు కూడా భారత్ నుంచి ఐటీ ఉద్యోగులను కోరుకుంటున్నాయి. తొలుత హెచ్1బీ వీసాలను రద్దు చేస్తానని ట్రంప్ అన్నారు. కానీ ఇప్పుడు అమెరికాలోకి వచ్చి పని చేయడానికి తెలివైన వ్యక్తులు కావాలని అంటున్నారు. భారత ఉద్యోగులను కూడా ట్రంప్ మెచ్చుకున్నారు. అమెరికా రాజకీయాలు, వ్యాపారాల్లో కీలకమైన వ్యక్తి ఎలాన్ మస్క్‌తో మాట్లాడినప్పుడు కూడా ట్రంప్ ఇదే మాట అన్నారు

ఖమర్ అఘా, రక్షణ నిపుణుడు. భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలే కాకుండా భౌగోళిక రాజకీయ పరిస్థితులపై కూడా ట్రంప్-మోదీ చర్చించనున్నారు. అమెరికాతో దౌత్య సంబంధాలను మెరుగుపర్చుకుంటూనే, అమెరికాకు గిట్టని రష్యా, ఇరాన్‌తో భారత్‌కు మెరుగైన సంబంధాలు ఉండటం, ఆంక్షలు, ఉమ్మడి ఆందోళనలు ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది.

### తెలంగాణలో

## మళ్లీ కులగణన సర్వే

### -పాల్గొనని వారి కోసం మాత్రమే

### -డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**టి మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్ బ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో సమగ్ర కులగణన సర్వే రిపోర్ట్‌పై చేసిన ప్రకటనపై అటు ప్రతిపక్షాలు.. ఇటు బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నాయి. దీంతోపాటు.. మాటల యుద్ధం కూడా కొనసాగుతోంది.. కులగణన సర్వే రిపోర్ట్ చరిత్రాత్మకమని ఈ సర్వే ద్వారా దేశానికి తెలంగాణ రోల్ మోడల్ అవుతుందని ఆశించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సర్వేలో బీసీల జనాభా గణనీయంగా తగ్గడంపై బీసీ సంఘాల నుంచి అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఈ తరుణంలో రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది.. తెలంగాణలో మళ్లీ కులగణన సర్వే చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. 3.1 శాతం మంది కుల గణన సర్వేలో పాల్గొనలేదని.. వారి కోసం మళ్లీ సర్వే చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 16 నుండి 28 వరకు కులగణన రీ సర్వే చేపట్టనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్లు ఆన్‌లైన్, టోల్ ఫ్రీ నంబర్ లేదా మండల కార్యాలయానికి వెళ్లి తమ వివరాలు ఇవ్వొచ్చని భట్టి తెలిపారు. సచివాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కులగణన సర్వే లెక్కలు వెల్లడించాం.. దీనిపై సభలో చర్చ కూడా జరిగిందని భట్టి విక్రమార్క తెలిపారు. ఎంతో సహేతుకంగా సర్వే నిర్వహించి గణాంకాలు వెల్లడించామన్నారు. 3.1 శాతం ఇళ్లలో సర్వే నిర్వహించలేదని సభలోనే చెప్పామని.. కొందరు ఉద్దేశపూర్వకంగానే వివరాలు వెల్లడించలేదని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ సహా పలువురు నేతలు సర్వేకు సహకరించలేదన్నారు. ఇప్పుడు మళ్లీ వారే రీసర్వే చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు.



## కేరళలో పవన్ కల్యాణ్

### -అగస్త్య మహర్షి ఆలయాన్ని సందర్శన



**టీ మీడియా, ఫిబ్రవరి 12,కేరళ:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దక్షిణాది రాష్ట్రాల పర్యటన కొనసాగుతోంది. ఆయన అక్కడ ప్రముఖ ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించనున్నారు. వైరల్ జ్వరం నుంచి కోలుకున్న పవన్ సనాతన ధర్మపరిరక్షణలో భాగంగా ఈ పర్యటన చేపట్టారు. మూడు రోజులపాటు కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని దేవాలయాలను సందర్శిస్తాఅగస్త్య మహర్షి ఆలయంలో పవన్ ప్రత్యేక పూజలు: దీనిలో భాగంగా బుధవారం కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి పవన్ కల్యాణ్ వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పవన్ కల్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, టీటీడీ బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారు. సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామస్వామి ఆలయాన్ని పవన్ సందర్శింన. మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర, స్వామిమలైయ్, తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలను పవన్ కల్యాణ్ దర్శించుకోనున్నారు.

### సీసీఐ పత్తి కొనుగోళ్లలో...

# భారీ అక్రమాలు

- టెంపరరీ రిజిస్ట్రేషన్ ధ్రువీకరణలో అవకతవకలు
- ఏడుగురు మార్కెటింగ్ కార్యదర్శుల సస్పెన్షన్.



**టి మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్రవ్యాప్తంగా భారత కాటన్ కార్పొరేషన్ (సిసిఐ) ద్వారా రైతుల పేరిట పత్తి కొనుగోళ్లలో భారీ అక్రమాల గుట్టు బట్టబయలైంది. సిసిఐ కొనుగోళ్లలో గిట్టుబాటు ధర లభిస్తుందనే అత్యాశతో మార్కెటింగ్ అధికారులతో కుమ్మక్కై మధ్య దళారులు రైతుల పేరిట టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాలతో పత్తి అమ్మకాలు సాగించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంత మంది రైతులు, ఎన్ని ఎకరాల్లో పత్తి పంట సాగు అయిందనే వివరాలను వ్యవసాయ శాఖ ముందుగానే సేకరించి మార్కెటింగ్ శాఖకు నివేదించింది. ఈ మేరకు మార్కెటింగ్ అధికారులు యాప్ కూడా రూపొందించి రైతుల వివరాలు నమోదు చేశారు. సీసీఐ కేంద్రాల వద్ద రైతులు విక్రయించే పత్తి ముడి సరకు బదులు కొందరు రైతుల పేరిట దళారులు వ్యవసాయ శాఖ ధ్రువీకరణ పత్రం లేకుండా, ఆధార్ కార్డులు నమోదు చేయకుండా మార్కెటింగ్ అధికారులతో కుమ్మక్కై భారీ ఎత్తున పత్తి అమ్మకాలు జరిపినట్టు తెలిసింది. ఈ మేరకు సిసిఐ పత్తి కొనుగోళ్లలో అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలడంతో ఏడుగురు మార్కెటింగ్ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైదరాబాద్ రీజియన్ లోను పత్తి కొనుగోళ్ల అక్రమాల బండారం బయటపడగా మరో ఏడుగురి పై వేటు పడినట్టు తెలిసింది.

**సస్పెన్షన్ వేటుపడ్డ మార్కెటింగ్ అధికారులు వీరే..**

సీసీఐ పత్తి కొనుగోళ్ల లో టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండానే రైతుల పేరిట భారీ ఎత్తున పత్తి కొనుగోళ్లు జరిగినట్టు తేలింది. దిగుబడి కంటే రెట్టింపు స్థాయిలో కొనుగోలు జరగడం అక్రమాలకు ఆస్కారం ఏర్పడింది. దీంతో బాధ్యులైన వరంగల్ రీజియన్ పరిధిలోని మార్కెటింగ్ కార్యదర్శులు ఏడుగురిపై సస్పెన్షన్ వేటుపడింది. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మార్కెటింగ్ కార్యదర్శి కాంబ్లె మధుకర్ (అదిలాబాద్ ఇంచార్జ్ ), చెన్నూరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రామాంజనేయులు, జనగామ కార్యదర్శి సంగినేని శ్రీనివాస్, పెద్దపల్లి మార్కెట్ కార్యదర్శి పృథ్వీరాజ్, భద్రాద్రి కొత్తగూడెం కార్యదర్శి శ్రీనివాస్, చిన్నకోడూరు కార్యదర్శి పరమేశ్వర్ సస్పెన్షన్ వేటుకు గురైన వారిలో ఉన్నారు.

**హైదరాబాద్ రీజియన్ లోనూ ఆవకతకవలు ..**

రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోళ్ల అక్రమాలపై వారం రోజులపాటు బిజినెస్ అధికారుల బృందాలు విచారణ జరిపాయి. వరంగల్ రీజియన్ తో పాటు హైదరాబాద్ రీజియన్ లోను టెంపరరీ రిజిస్ట్రేషన్ లేకుండా రైతుల పేరిట బురిడీ కొట్టించి మార్కెటింగ్ అధికారులతో చేతులు కలిపి పెద్ద ఎత్తున కొనుగోలు జరిగినట్లు తేలింది. ఈ మేరకు కొందరిపై సస్పెన్షన్ వెయిట్ వేసేందుకు మార్కెటింగ్ ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేసినట్టు తెలిసింది.



## తల్లికి వందనం, అన్నదాత, ఉచిత బస్సు

### - బడ్జెట్‌పై సీఎం చంద్రబాబు చర్చ

**టీ మీడియా, ఫిబ్రవరి 12,అమరావతి :** ఈనెల 28వ తేదీన శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో నిర్వహించిన సమీక్షలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇప్పటికే ప్రకటించినందున బడ్జెట్‌లో అందుకు తగ్గ కేటాయింపులపై కీలకంగా చర్చించినట్లు తెలుస్తోంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు వంటి పథకాలను ఈ ఏడాది నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయడం సర్కారుకు సవాల్‌గా మారింది. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఆర్థిక ఆరోగ్యసూచిలో రాష్ట్రం అట్టడుగున ఉందనే అంశమూ ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో భవిష్యత్ ఆదాయాలను కూడా వాడేయడం వల్లే ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయనే అభిప్రాయానికి సీఎం వచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉచిత ఇసుక వంటి పాలసీతో ప్రభుత్వం ఆదాయం వదులుకున్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే పింఛన్ల పెంచడంతోపాటు నెలకు రూ.2,720 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోందనే విషయం ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులకు కేంద్ర సాయంతో కొంత ఊరట లభించిందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రాష్ట్ర అర్థిక స్థితిగతుల దృష్ట్యా ప్రత్యేక సాయం అధించాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం ఇప్పటికే కోరారు. సంక్షేమం ఇస్తూ అభివృద్ధి పనులను కొనసాగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నందున అందుకుతగ్గట్లుగా బడ్జెట్ కూర్పు సాగుతోంది.

## ఉచిత పథకాలు ఇవ్వడం మంచిదికాదు

### -సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**టీ మీడియా, ఫిబ్రవరి 12, డిల్లీ :** ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉచిత పథకాలు ఇవ్వడం ఏమాత్రం మంచిది కాదని, వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడటం లేదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులైన వారికి ఆశ్రయం కల్పించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం ఉచితాలపై పైవిధంగా వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలు ప్రకటించే పద్ధతి మంచిది కాదని పేర్కొంది. దురదృష్టవశాత్తూ వీటి కారణంగా ప్రజలు కష్టపడి పనిచేసేందుకు ఆసక్తి చూపడం లేదని అభిప్రాయపడింది. ఉచిత రేషన్, డబ్బులు అందుతున్నాయని%ో% ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతో ఇలా జరుగుతోందని వ్యాఖ్యానించింది. ప్రజలకు సౌకర్యాలు అందించాలనే ప్రభుత్వాల ఉద్దేశాలు మంచివేనని, కానీ వారిని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి సుప్రీంకోర్టుకు తెలిపారు. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు వెల్లడించారు. అయితే, ఈ పేదరిక నిర్మూలన మిషన్ ఎంత కాలం పని చేస్తుందో తెలియజేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది.



## కలసి వస్తే కాంగ్రెస్ తో

### -లేకుంటే ఒంటరిగానే

### -సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

మిగతా 3లో..

## ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేయాల

**-మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**



**టీ మీడియా ,ఫిబ్రవరి 12 ,దేవరకద్ర** :స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో దేవరకద్ర మున్సిపల్ మండల బీఆర్ఎస్ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేయాలని, రిజర్వేషన్ లతో సంబంధం లేకుండా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి.గ్రామాల్లో ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసాలు వివరించి కాంగ్రెస్ మేనిఫెస్టో లో గల హామీలను మరొక్కసారి ప్రజలకు గుర్తు చేయాలి.గ్రామ,మండల స్థాయిలో మన గొంతు వినిపించాలంటే స్థానిక ఎన్నికల్లో గెలవాలి.కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెప్పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని పట్టణ గ్రామ ప్రజలకు ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని ఆయన సూచించారు.

## ఆకట్టుకున్న ఎద్దుల బండలాగుడు పోటీలు



**టీ మీడియా, ఫిబ్రవరి 12 ,నర్వ:**నర్వ మండలం లోని రాంపూర్ గ్రామ సమీపంలో మటం దగ్గర శ్రీ శ్రీ శ్రీ సద్గురు శరణ శంకర సిద్ధ లింగ మహారాజ మహోత్సవ జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన ఒంగోలు జాతి గిత్తల నాలుగు పళ్ళ బండలాగుడు పోటీలకు రాంపూర్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ , మండల నాయకుల చేతులమీదుగా గెలుపొందిన వారికి నాగన్న గారి శ్రీనివాసరెడ్డి డిసిసి జిల్లా జనరల్ సెక్రెటరీ నర్వ మండల ప్రధాన కార్యదర్శి నాగన్నగారికి వివేకవర్ధన్ రెడ్డి వారిచేత విజేతలకు బహుమతులు అందజేయించారు. అలాగే రాంపూర్ గ్రామానికి చెందిన గౌస్ మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి సొంత అభిమానంతో కన్సొలేషన్ ప్రైజ్ లు కూడా విజేతల ను అభినందిస్తూ అందించారు. నగదు బహుమతి లక్ష రూపాయల మేరకు అందజేసిన నాగన్నగారి బ్రదర్స్ ను నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ తో పాటు మండల కార్యవర్గం రాంపూర్ గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. ఇలాంటి ఆధ్యాత్మికమైన దైవ కార్యక్రమములో రైతులను ప్రోత్సహించే విధంగా గొప్ప కార్యక్రమాలు మున్ముందు ఎన్నో చేయాలని ఈ సందర్భంగా వారిని కొనియాడారు.

## మట్టి రోడ్డు పనులు ప్రారంభం



**టీ మీడియా ,ఫిబ్రవరి 12, చిన్న చింతకుంట** :చిన్న చింతకుంట మండల కేంద్రము లోని కుర్వ శంకరయ్య పొలం నుండి మద్దూరు మెయిన్ రోడ్ ఎర్ర కాలువ వరకు, జడ్పీ హైస్కూల్ దర్గా వద్ద పల్లె బాట మీదుగాఎంఎల్ఏ జి మధుసూదన్ రెడ్డి ప్రత్యేక నిధుల కేటాయింపుతో మట్టి రోడ్డు పనులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభిస్తున్న దేవరకద్ర నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా పొలాలకు వెళ్ళాలంటే చాలా ఇబ్బందిగా ఉండేది.రోడ్డుకుఇరువైపులా కంపచెట్లు,రోడ్డు మొత్తం గుంతలు, మనుషులు నడవడానికి ఇబ్బందిగా ఉండేదని,వర్ష కాలమైతే మరీ కష్టంగా ఉండేది. రోడ్లు మరమత్తులు చేయిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేసి ఎంఎల్ఏ జిఎంఆర్ కు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ నేతలు,నాయకులు పాల్గొన్నారు.

## శివ పూజ మహోత్యవం లో ఎమ్మెల్యే



**టీ మీడియా, ఫిబ్రవరి 12,మేడ్చల్:**రాజీవ్ గాంధీ నగర్, నల్లగుట్టలో వెలసియున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24వ ద్వాదశ జ్యోతిర్లింగాల శివ పూజ మహోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, “సామాజిక సమగ్రతను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి” అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, ఏరువ శంకరయ్య, నాయకులు ఎత్తరి మారయ్య, వేణు యాదవ్, ఫిరోజ్, చిన్న చౌదరి, బద్రి, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీల్లో ముందస్తు అడ్మిషన్లు.

**-ఇంటర్ బోర్డు సీరియస్ వార్నింగ్**

**టి మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్:** రాష్ట్రంలోని ఇంటర్ కాలేజీల్లో ముందస్తు అడ్మిషన్లపై ఇంటర్ బోర్డుకు ఫిర్యాదులు క్యూ కట్టాయి. దీనిపై ఇంటర్ బోర్డు బుధవారం ప్రకటన జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్ ప్రవేశాలు చేపడితే చర్యలు తప్పవని ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు వార్నింగ్ ఇచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ అడ్మిషన్లకు సంబంధించి జూనియర్ కాలేజీల ఇంకా షెడ్యూల్ ఇవ్వలేదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. అనుబంధ కాలేజీల గుర్తింపు అయ్యాకే అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థుల పేరెంట్స్‌కు సూచించింది. బోర్డు అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల చేయకముందే కాలేజీలు ముందస్తు అడ్మిషన్లు చేపట్టొద్దని జూనియర్ కాలేజీల యాజమన్యాలకు సూచించింది.

ఈ నేపథ్యంలో ఇంటర్ ప్రవేశాలకు సంబంధించి తాము ఇంకా షెడ్యూల్ జారీ చేయలేదనీ, విద్యార్థులు- తల్లిదండ్రులు షెడ్యూల్‌కు ముందే ప్రవేశాలు చేపట్టరాదని సూచించింది. షెడ్యూల్ ఎప్పుడు విడుదల చేసేది త్వరలోనే అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడిస్తామని స్పష్టం చేసింది. అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు కూడా ఇంటర్ బోర్డు సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. కొత్త అకడమిక్ సెషన్‌కు ఇంటర్ బోర్డు ఇచ్చే షెడ్యూల్ ప్రకారంగానే ప్రవేశాలు చేపట్టాలని, ఇందుకు విరుద్ధంగా ప్రవేశాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

## ఎగ్జిబిషన్‌లో భారీ అగ్నిప్రమాదం

**- కాలిబూడిదైన దుకాణాలు**



**టీ మీడియా, ఫిబ్రవరి 12,విజయవాడ** :లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యాధరపురంలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న కశ్మీర్ జలకన్యల ఎగ్జిబీషన్?లో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 20 దుకాణాల వరకు కాలి దగ్ధమైయ్యాయి. లక్షలాది రూపాయల ఆస్తి నష్టం వాటిలింది. అగ్నిమాపక సిబ్బంది సకాలలంలో చేరుకోవడంతో మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్ని ప్రమాద ఘటనకు కారణం ఏంటి అనే విషయం పై అధికారులు విచారణ జరుపుతున్నారు. ఈ ప్రమాదంలో దుస్తులు, అలంకరణ సామాగ్రి కాలిబుడిద అయ్యాయి. ఘటన స్థలాన్ని పశ్చిమ మండల ఏసీపీ దుర్గారావు, అగ్నిమాపక శాఖ అధికారులు శంకరావులు పరిశీలించారు.


**ఘటనపై హోంమంత్రి ఆరా**

ఈ అగ్నిప్రమాదంపై హోంమంత్రి అనిత స్పందించారు. ప్రాణ, ఆస్తి నష్టంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్ పేలుడుతో వ్యాపించిన మంటలను అదుపులోకి తెచ్చినట్లు పోలీస్, అగ్నిమాపక అధికారులు వెల్లడించారు. ఎండలు మొదలైన నేపథ్యంలో ప్రమాదాలకు ఆస్కారం లేకుండా వ్యాపారులు బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు. విజయవాడ వెస్ట్ డివిజన్ ఏసీపీ ఎన్ఎస్వీకే దుర్గారావుతో మంత్రి అనిత ఫోన్?లో మాట్లాడారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి దుకాణాలు దగ్ధమైనట్లు దుర్గారావు వివరించారు

## నోటాపై న్నికల సంఘం సమావేశం

**-బీఆర్ఎస్ కావాలంటోంది**

**- బీజేపీ మాత్రం నో కామెంట్**




**టి మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్ బ్యూరో:** స్థానిక సంస్థల్లో అభ్యర్థి ఏకగ్రీవమైనప్పుడు నోటాతో ఎన్నిక నిర్వహించడంపై రాష్ట్ర ఎన్నికల సంఘం రాజకీయ పార్టీల అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, తెలంగాణ టీడీపీ, ఎంఐఎం, సీపీఎం, సీపీఐ, జనసేన పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటా తప్పనిసరిపై ఆయా రాజకీయ పార్టీ నేతలతో ఎన్నికల సంఘం అధికారులు చర్చించారు. అలాగే ఓటర్ల తుది జాబితాపైనా చర్చ జరిగింది.అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాపై రాజకీయ పార్టీలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశాయి. నోటాను అభ్యర్థిగా పరిగణించడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. ఏకగ్రీవమైన చోట ఎన్నిక నిర్వహించడం ఖర్చుతో కూడిన అంశమని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచింది. నోటాను అభ్యర్థిగా పరిగణించడాన్ని బీఆర్ఎస్ సమర్థించింది. ఏకగ్రీవ ఎన్నిక కోసం బెదరింపులు, బలప్రదర్శన చేసే అవకాశముందని తెలిపింది.

మాకు సమయం కావాలి

ఏకగ్రీవ ఎన్నికలపై సుప్రీంకోర్టులో కేసు ఉన్నందున బీజేపీ తమ అభిప్రాయం చెప్పలేమంది. పంచాయతీ ఎన్నికల నిబంధనల ప్రకారమే నిర్వహించాలని తెలిపింది. నోటాతో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పిందని సీపీఎం పేర్కొంది. అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మళ్లీ ఎన్నిక పెట్టొద్దని చెప్పింది. నోటాపై తమ అభిప్రాయాన్ని రెండు రోజుల్లో చెప్తామని టీడీపీ తెలిపింది. ఒకే అభ్యర్థి ఉన్నచోట కూడా నోటా ఉండాలని జనసేన తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

## కిటకిటలాడుతున్న మీ సేవ కేంద్రాలు

**- గంటల కొద్ది సమయం**

**ఇబ్బంది పడుతున్న ప్రజల**



**టి మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్?కార్డుల దరఖాస్తుదారులతో మీ సేవ కేంద్రాలు కిక్కిరిసిపోతున్నాయి. సోమవారం సాయంత్రం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కాగా మంగళవారం ఉదయం నుంచి మీ-సేవ కేంద్రాలకు దరఖాస్తుదారులు క్యూ కడుతున్నారు. బుధవారము ఇవాళ ఉదయం 6 గంటల నుంచే మీ-సేవ కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరారు. రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం, ఆధార్‌కార్డు అప్‌డేట్ కోసం జనాలు భారీగా తరలివస్తున్నారు. ఒకేసారి రద్దీ పెరగడంతో సర్వర్లు మొరాయిస్తున్నాయని మీ-సేవ నిర్వాహకులు వాపోతున్నారు. అలాగే దరఖాస్తులు చేసుకునేందుకు గంటల కొద్దీ సమయం పడుతుందని జనాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మీసేవ కేంద్రం వద్ద జనం బారులు :** ఇవాళ ఉదయం 6 గంటల నుంచే హైదరాబాద్?లోని కోఠి ప్రభుత్వ మీ-సేవ కేంద్రం, మలక్?పేట పౌరసరఫరాల శాఖ కార్యాలయం ముందు కొత్త రేషన్?కార్డు దరఖాస్తుదారులు బారులు తీరారు. గంటల తరబడి క్యూలైన్?లో ఉన్నా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మీ సేవలో సరిపడా స్టాఫ్ లేకపోవడంతో పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. అయితే రేషన్‌కార్డుల కోసం ప్రజాపాలన కార్యక్రమం, కులగణన లేదా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ ఇప్పుడు అర్జీ పెట్టుకోవాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

**రేషన్‌కార్డుల దరఖాస్తుల్లో గందరగోళం :** మరోవైపు రేషన్‌కార్డులకు దరఖాస్తుల్లో గందరగోళం నెలకొంది. రేషన్‌కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత రసీదును సివిల్ సప్లై ఆఫీసులో ఇవ్వాలని మీసేవ నిర్వాహకులు చెపుతున్నారు. దీంతో ప్రజలు రసీదులు తీసుకుని సివిల్ సప్లై కార్యాలయానికి వెళ్తున్నారు. రెండుచోట్ల గంటల కొద్దీ వేచిఉండాల్సి వస్తోందని.. మీ సేవలో దరఖాస్తు చేశాక మళ్లీ రసీదు ఎందుకు ఇవ్వాలని అధికారులపైన మండిపడుతున్నారు.

**ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ :** రేషన్‌కార్డు అర్హుల జాబితాలో పేర్లు రానివారు ‘ప్రజాపాలన’లో దరఖాస్తు చేసుకోని వారికి మళ్లీ అర్జీ పెట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. ఇందులో భాగంగా నూతన రేషన్‌కార్డుల కోసం జనాలు క్యూ కడుతున్నారు. ఇప్పటివరకు ఖమ్మం జిల్లాలో 17,088, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 38,879 దరఖాస్తులు అందాయి. ప్రస్తుతం వీటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత అర్హులు ఎవరనేది తేల్చనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

**నిరీక్షణకు తెరపడేనా :** రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డుల కోసం లక్షలాది ప్రజలు నిరీక్షిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నూతన రేషన్‌కార్డుల జారీ ప్రక్రియలో వేగం అందుకుంది. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోని పేదల్లో ఆశలు చిగురించాయి. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను అధికారులకు అందించారు. వీటి ఆధారంగా అర్హుల జాబితాను అధికారులు రూపొందించి గ్రామసభల్లో ప్రవేశపెట్టారు. గ్రామసభల ఆమోదంతో లబ్ధిదారుల వివరాలు సేకరించి తుది జాబితా తయారుచేశారు. ప్రభుత్వం ఆదేశాలిస్తే రేషన్‌కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టాలని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ కొంత ఆలస్యం కావొచ్చునని సమాచారం.

## రేషన్‌కార్డులకు దరఖాస్తుల్లో గందరగోళం

**- మీసేవ కేంద్రాల్లో ప్రజలు**



**టి మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణపై సర్కారు స్పష్టత ఇచ్చింది. ఇది నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ మీ-సేవా కేంద్రాల వద్ద కొత్తగా దరఖాస్తులు చేసుకోవడానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో ఆయా సెంటర్ల వద్ద రద్దీ, గందరగోళం కొనసాగుతోంది. ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణకు నిర్దేశిత గడువు ఏమీ లేదని, విధించలేదని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ, ఔత్సాహిక దరఖాస్తుదారులెవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ వర్గాలు వెల్లడించాఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన కుల గణన, ప్రజాపాలన సహా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లేదా మండల కేంద్రాలు, పురపాలక సంఘాల్లో దరఖాస్తు చేసుకున్న కుటుంబాలు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ వర్గాలు తేల్చి చెప్పాయి. ఇప్పటికే ఆయా దరఖాస్తుల అర్హతలపై నిశితంగా పరిశీలన సాగుతోంది. ప్రస్తుతం మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తుల కోసం ఒక్కసారిగా రావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశాయి. హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 6 గంటల నుంచే చాలా మీ - సేవా కేంద్రాల్లో రద్దీ కొనసాగుతోంది. దీంతో తీవ్ర గందరగోళం నెలకొంది.

**మీ సేవ స్లిప్ మీ దగ్గరే ఉచుకోండి**


అలాగే మీ-సేవ సిబ్బంది కొరత కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అంతా ఒక్కసారి కాకుండా ఒక్కొక్కరూ తీరిక వేళల్లో సమయం తీసుకుని మెల్లగా వచ్చి దరఖాస్తులు చేసుకోవచ్చని, ఆ దరఖాస్తులు ఎంట్రీ తర్వాత మీ-సేవ కేంద్రాల్లో ఇచ్చే స్లిప్ అభ్యర్థుల వద్ద పెట్టుకోవాలని పౌరసరఫరాల శాఖ స్పష్టంగా చెప్పింది. తొందరపడి కంగారుగా ఆ ఎంట్రీ రిసిప్ట్ పౌరసరఫరాల శాఖ లేదా చౌక ధరల దుకాణాల్లో ఇవ్వాల్సిన అవసరం లేదని ప్రకటించింది. క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారులెవరూ కూడా ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదు. ఇది నిరంతర ప్రక్రియ అని తేల్చిచెప్పింది.

**గందరగోళం**

రేషన్‌కార్డులకు దరఖాస్తుల్లో కాస్త గందరగోళం నెలకొంది. రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటున్న వారు, రసీదును సివిల్ సప్లై ఆఫీసులో ఇవ్వాలని మీసేవ నిర్వాహకులు చెప్పారు. రసీదులు తీసుకుని సివిల్ సప్లై కార్యాలయానికి ప్రజలు వెళుతున్నారు. దీంతో మీ సేవ కేంద్రాలు, సివిల్ సప్లై కార్యాలయం వద్ద రద్దీ భారీగా పెరిగిపోయింది. రెండు చోట్ల గంటలకొద్దీ ప్రజలు వేచి ఉండాల్సిన వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీసేవలో దరఖాస్తు చేసిన తర్వాత మళ్లీ రసీదు ఎందుకు ఇవ్వాలని దరఖాస్తుదారులు మండిపడుతున్నారు. ఈ క్రమంలో పౌరసరఫరాల శాఖ స్పష్టతను ఇచ్చింది.

## గ్యాస్ స్టవ్ బర్నర్ క్లీన్ చేస్తే మెరుస్తుంది

**- సింపుల్ చిట్కాలివే**



**టి మీడియా, ఫిబ్రవరి 12, కల్చరల్ :** వంటింట్లో పాలు పొంగిపోవడం సహజం. టీ అలా పెట్టి ఇలా వెళ్లొచ్చేసరికి పొంగిపోయి పొయ్యిని అప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిన పరిస్థితి వస్తుంది. గ్యాస్ స్టవ్ వాడుతున్నా కొద్దీ జిడ్డు మరకలు పేరుకుపోతుంటాయి. శుభ్రం చేయడం కాస్త ఆలస్యమైతే చాలు మొండి మరకలు పేరుకుపోతుంటాయి. గ్యాస్ స్టవ్‌తో పాటు దానిపై ఉన్న పాత్రలు, బర్నర్ మరకలను తొలగించడం కొంచెం కష్టమైన పనే. అందుకే ఈ మరకలను తొలగించడానికి గృహిణులు వివిధ ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే, మరకలు తొలిగే పరిష్కారం వంటగదిలోనే ఉందని తెలుసా? కొన్ని రకాల పదార్థాలను ఉపయోగించి గ్యాస్ బర్నర్లు, స్టవ్‌పై మరకలను ఈజీగా తొలగించవచ్చు.వంట గ్యాస్ పొయ్యి అంచులపై జిడ్డు ఎక్కువగా పేరుకుపోతుంది. బర్నర్?లు నల్లగా మారిపోతాయి. వీటిని తిరిగి మెరిపించాలంటే నల్లగా, జిడ్డు పట్టిన గ్యాస్ బర్నర్లను తెల్లగా మార్చడానికి ఆపిల్ సైడర్ వెనిగర్ చక్కగా ఉపయోగపడుతుంది. దీని కోసం స్టవ్‌పై మరకలు ఉన్న చోట్ల కొన్ని చుక్కల ఆపిల్ సైడర్ వెనిగర్ వేసి దానిని అలాగే ఉంచాలి. ఆరిన తర్వాత స్క్రబర్ సాయంతో తుడిచి తర్వాత నీటితో శుభ్రం చేయడం వల్ల గ్యాస్ స్టవ్ మెరుస్తుంది. స్టవ్ బర్నర్ నల్లగా ఉంటే ఆపిల్ సైడర్ వెనిగర్‌కు కొంచెం బేకింగ్ సోడా కలుపుకొని అందులో గ్యాస్ బర్నర్‌లను వేసి 20 నిమిషాలు అలాగే ఉంచాలి. ఆ తర్వాత బ్రష్‌తో రుద్ది చల్లటి నీటిలో కడగాలి. ఇలా చేయడం వల్ల గ్యాస్ బర్నర్లు పరిశుభ్రంగా కనిపిస్తాయి.

**ఉల్లిపాయలు ఉడికించి :** గ్యాస్ స్టవ్, బర్నర్లను శుభ్రం చేయడానికి ఉల్లిపాయలు చక్కగా పనికొస్తాయి. కొన్ని ఉల్లిపాయలను తీసుకొని 20 నిమిషాలు ఉడకబెట్టి పక్కనబెట్టాలి. నీరు చల్లారిన తర్వాత స్టవ్ మీద మరకలను శుభ్రం చేసుకోవాలి. ఉల్లిపాయలు ఉడికించిన నీటితో శుభ్రం చేసుకుంటే గ్యాస్ స్టవ్ కొన్ని నిమిషాల్లో శుభ్రం అవుతుంది. అంతే గాకుండా నీటిలో వేసి మరిగించినా గ్యాస్ బర్నర్ క్లీన అవుతుంది.

**బేకింగ్ సోడా :** గ్యాస్ స్టవ్ మాత్రమే కాదు వంటింట్లో ఇతర పాత్రలను పరిశుభ్రం చేయడానికి బేకింగ్ సోడాను ఉపయోగిస్తారు. దీంతో పాటు నిమ్మరసం, ఆపిల్ వెనిగర్ బేకింగ్ సోడాతో కలిపి గ్యాస్ స్టవ్‌ను శుభ్రం చేసుకోవచ్చు. ముందుగా ఈ ద్రావణాన్ని సిద్ధం చేసుకుని వస్త్రం లేదా బ్రష్ అందులో ముంచి బర్నర్ శుభ్రం చేసుకుంటే క్లీన్ అవుతాయి.

**నిమ్మకాయ :** మొండి మరకలను తొలగించడంలో నిమ్మ రసం ఎంతో చక్కగా ఉపయోగపడుతుంది. ఇందుకు నిమ్మరసం మాత్రమే కాదు నిమ్మ తొక్క కూడా ఉపయోగించవచ్చు. రసం నిల్వ చేసుకున్నాక నిమ్మ తొక్కలు తీసుకుని కొన్ని చుక్కల బేకింగ్ సోడా లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ కలుపుకోవాలి. అన్నింటితో కలిపి స్టవ్ బర్నర్ రుద్దుకుంటే సరి. జిడ్డుతో పాటు మరకలు కూడా మాయం.

**డిష్ వాష్ :**నిమ్మకాయ, బేకింగ్ సోడా, ఉల్లిపాయలు మాత్రమే కాదు మీ వంటగదిలో ఉపయోగించే డిష్ వాష్‌ను కూడా ఉపయోగించవచ్చు. దీని కోసం స్క్రబ్బర్ పై కొన్ని చుక్కలు వేసుకుని గ్యాస్ స్టవ్‌పై పేరుకుపోయిన మరకలపై రుద్దితో సరిపోతుంది.

## ఫ్లెక్సీలు చించిన వారిపై చర్యలు

**-సీఐ మల్లేష్ ని కోరిన బిఆర్ఎస్ నాయకులు**



**టీ మీడియా, ఫిబ్రవరి 12,మేడ్చల్:**సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్ లో శ్రీశ్రీ శ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి తల్లి 20 వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ బ్యానర్లను కాలనీ ఎంట్రన్స్ లో తొమ్మిదో తారీఖు ఆదివారం రోజున 11:30 (అర్ధరాత్రి) నుంచి 12 గంటల మధ్యలో ఆటోలలో వచ్చి చాకులతో బ్లేడ్లతో ఇష్టానుసారంగా ఫ్లెక్సీలను కోసి పారేశారు. ఇది మొదటిసారి కాకుండా గతంలో కూడా పలుమార్లు ఇదే బ్యాచ్ బ్యానర్లను కోసిన సంగతి కూడా జీడిమెట్ల సీఐ మల్లేష్ కి కలిసి బి ఆర్ ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, పివి భాస్కర్ రెడ్డి, ఎస్సార్ నాయక్ నగర్ కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీలు కోసిన వారిని అలాగే ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని మరోసారి ఏ పార్టీ ఫ్లెక్సీలు కూడా వారు చెయ్యి వేయకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జీడిమెట్ల సిఐని కోరారు. స్పందించిన జీడిమెట్ల సీఐ మల్లేష్ మాట్లాడుతూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**టి మీడియా, ఫిబ్రవరి 12, పినపాక ప్రతినిధి:**ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మొండికుంట గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు చా తర్ల వెంకన్న దశదిన కర్మలకు, ఏఐటీయూసీ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 10400 రూపాయలు, 75 కేజీల బియ్యం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్, మండల కార్యదర్శి ఎడెల్లి శ్రీను, యూనియన్ నాయకులు తిప్పారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ధారావత్ రాంబాబు, సున్నం శ్రీను, సామ చంద్రశేఖర్ రెడ్డి, రవి, దొడ్డ వెంకటేశ్వర్లు, ఇస్లావత్ రాజు, చామంచుల శ్రీను చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.




## నామినేషన్ల లో ఆర్వోలదే కీలక పాత్ర

**-అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు**

**టీ మీడియా, ఫిబ్రవరి 12, వనపర్తి బ్యూరో :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఆర్వోలదే కీలక పాత్ర అని, ఏ చిన్న పొరపాటుకు తావు ఇవ్వొద్దని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ఆర్వోలు, ఏఆర్వోలకి ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జెడ్పిటిసి ఎన్నికల కోసం 17 మంది ఆర్వోలు, ఎంపీటీసీ ఎన్నికల కోసం 53 మంది ఆర్వోలు, మరో 53 మంది ఏఆర్వోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ నుంచి కౌంటింగ్ వరకు ఆర్వోలది కీలకపాత్ర ఉంటుందని, ఏ చిన్న పొరపాటుకు తావు ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు నామినేషన్లు సమర్పించినప్పుడు, సంబంధిత డాక్యుమెంట్లు, వివరాలు అన్నీ సక్రమంగా ఉన్నాయో లేవో చూసుకో వాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్తికి ప్రతిపాదిత వ్యక్తుల హాజరు, వారి వివరాలు, నామినేషన్ స్థానికత వివరాలు, నామినేషన్ ఫీజు సక్రమంగా తనిఖీ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో క్లరికల్ పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. తప్పనిసరిగా, అభ్యర్థుల సమక్షంలోనే స్క్రూటీని నిర్వహించాలని చెప్పారు. ఎన్నికల నిబంధనలన్నిటిని నామినేషన్ల ప్రక్రియలో తూచా తప్పకుండా పాటించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియలో కారణం లేకుండా నామినేషన్లను తిరస్కరించడానికి వీలు లేదన్నారు. నామినేషన్లను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను పేర్కొనాలని సూచించారు. గురువారం పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఆర్వోలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, శిక్షణకు వచ్చే వారందరూ సకాలంలో హాజరుకావాలని, లేనిపక్షంలో షోకాజ్ నోటీసులు జారీ చేయబడతాయని చెప్పారు. జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి , ఏవో భాను ప్రకాష్, ఎన్నికల సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐ.టి టవర్ కు నిధులు మంజూరు

**ఎప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) టవర్ మంజూరు అయిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు.బుధవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయ మీడియా సెంటర్లో విలేకరుల సమావేశంలో జి. చిన్నారెడ్డి ఐ.టి టవర్ మంజూరు అంశాలను వెల్లడించారు.వనపర్తి లో ఐటీ టవర్ నిర్మాణం కోసం రూ 22 కోట్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఐ టీ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని చిన్నారెడ్డి తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ వన్ తేదీ 11-2-2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణ శివారులోని నాగవరం గ్రామంలోని రెండు ఎకరాల స్థలంలో ఐటీ టవర్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 25 వేల చదరపు అడుగుల లో ఐటీ భవన నిర్మాణం జరుగుతుందని ఈ భవనంలో ఏకకాలంలో 250 మంది ఐటి ప్రొఫెషనల్స్ పనిచేసుకునే సౌకర్యం ఉంటుందని చిన్నారెడ్డి వివరించారు. గ్రామీణ ప్రాంతంలో ఐటి అబ్బులను అభివృద్ధి చేయడంలో భాగంగా వనపర్తికి ఐటి టవర్ మంజూరు అయిందని సామాజిక ఆర్థిక అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి సౌకర్యం కల్పించేందుకు ఈ ఐటి టవర్ ను వనపర్తి లో ఏర్పాటు చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు.వనపర్తి కి మంజూరు అయిన హైటు టవర్ ను ఒక సంవత్సరం కాలంలో నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా లక్ష్యాన్ని నిర్ణయించుకున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. ఐటీ ప్రొఫెషనల్ ప్రొఫెషనల్ స్కూల్ ఐటీ టవర్ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని వనపర్తి జిల్లాకు ఇది శుభవార్త అని చిన్నారెడ్డి తెలిపే పేర్కొన్నారు. వనపర్తి ప్రాంతంలో విద్యాభ్యాసం చేసిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ వల్ల ఐటీ టవర్ మంజూరు అయిందని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు.

## రాజ్యసభకు కమల్ హాసన్..?

### -డీఎంకే నామినేట్ చేసే ఆలోచన



**టీ మీడియా, ఫిబ్రవరి 12,చెన్నై:**తమిళ సూపర్ స్టార్, విలక్షణ నటుడు కమల్ హాసన్ రాజ్యసభలోకి అడుగుపెట్టే సూచనలు కనిపిస్తున్నాయి. తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ కమల్‌ను రాజ్యసభకు నామినేట్ చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది జులైలో జరిగే రాజసభ్య ఎన్నికల్లో డీఎంకే తమ అభ్యర్థిగా కమల్‌ను ప్రతిపాదించే అవకాశం ఉంది. ఇప్పటికే తమిళనాడు మంత్రి పీకే సేకర్ బాబు కమల్ హాసన్‌తో ఆయన నివాసంలో బుధవారం భేటీ అయ్యారు. రాజ్యసభ అంశం గురించే వీరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాగా కమల్ హాసన్ మక్కల్ నిధి మయం(ఎంఎన్‌ఎం) పేరుతో రాజకీయ పార్టీ స్థాపించి.. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ పొత్తులో భాగంగానే ఎంఎన్‌ఎంకు ఒక రాజ్యసభ సీటును కేటాయించనుంది డీఎంకే.ఆ పార్టీతో పొత్తు పెట్టుకునే సమయంలో దేశ భవిష్యత్తు కోసం ఆలోచించి.. కూటమి కడుతున్నట్లు వెల్లడించారు. 2024 సమయంలో డీఎంకేకు మద్దతు ఇచ్చిన కారణంగా కమల్ హాసన్‌కు రాజ్యసభ సీటు ఇచ్చేందుకు గతంలోనే తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ హామీ ఇచ్చినట్లు సమాచారం. జూన్‌లో మొత్తం ఆరు రాజ్యసభ సభ్యుల పదవీ కాలం ముగియనుంది. దీంతో జులైలో డీఎంకే తరపున కమల్ హాసన్‌ను నామినేట్ చేయాలనే స్టాలిన్ ఆలోచనను మంత్రి సేకర్ బాబు, కమల్‌తో పంచుకున్నట్లు తెలుస్తోంది. మరి అన్ని అనుకున్నట్లు జరిగితే.. కమల్ హాసన్‌ను త్వరలోనే రాజ్యసభ ఎంపీగా చూడొచ్చు. కమల్ అభిమానులు కూడా ఆయనను ఎంపీగా చూడాలని ఆశపడుతున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి .కాగా రాజకీయా పార్టీ పెట్టి 2021లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన కమల్ హాసన్ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపించలేదు. అలాగే అర్బన్ లోకల్ ఎలక్షన్స్ బరిలోకి దిగి 140 చోట్లా పోటీ చేస్తే.. ఒక్కచోట కూడా గెలుపొందలేదు. కానీ గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం డీఎంకేకు పూర్తి మద్దతు ఇచ్చిన కమల్.. ఆ పార్టీ విజయం కోసం తీవ్రంగా శ్రమించారు. అనేక ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని దేశం కోసం డీఎంకేను గెలిపించాలని కోరారు. అప్పుడు కమల్ పడిన కష్టానికి ఇప్పుడు రాజ్యసభ సీటు ఇచ్చి గౌరవించాలని డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ భావిస్తున్నట్లు సమాచారం.

## మంత్రి పొంగులేటిని కొలన్ హన్మంత్ రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 12,మేడ్చల్ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురం వెంచర్ వారు 30సం॥ల గా అక్కడ 100 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారు ప్రస్తుతం అక్కడ నూతనంగా రిజిస్టేషన్ మరియు పర్మిషన్ కొరకు వారు ప్రయత్నించగా వారి స్థలాలు ప్రోహిబిటెడ్ లో ఉన్నాయని స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రోహిబిటెడ్ సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఉచిత పథకాలు ఇవ్వడం మంచిదికాదు

### -సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**టీ మీడియా, ఫిబ్రవరి 12, డిల్లీ :** ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉచిత పథకాలు ఇవ్వడం ఏమాత్రం మంచిది కాదని, వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడటం లేదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులైన వారికి ఆశ్రయం కల్పించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం ఉచితాలపై పైవిధంగా వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలు ప్రకటించే పద్ధతి మంచిది కాదని పేర్కొంది. దురదృష్టవశాత్తూ వీటి కారణంగా ప్రజలు కష్టపడి పనిచేసేందుకు ఆసక్తి చూపడం లేదని అభిప్రాయపడింది. ఉచిత రేషన్, డబ్బులు అందుతున్నాయని ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతో ఇలా జరుగుతోందని వ్యాఖ్యానించింది. ప్రజలకు సౌకర్యాలు అందించాలనే ప్రభుత్వాల ఉద్దేశాలు మంచివేనని, కానీ వారిని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి సుప్రీంకోర్టుకు తెలిపారు. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు వెల్లడించారు. అయితే, ఈ పేదరిక నిర్మూలన మిషన్ ఎంత కాలం పని చేస్తుందో తెలియజేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది.

## కలసి వస్తే కాంగ్రెస్ తో

### -లేకుంటే ఒంటరిగానే

### -సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



**టీ మీడియా, ఫిబ్రవరి 12,హైదరాబాద్ :** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. తమకు మిత్రపక్షమైన కాంగ్రెస్ తమతో కలసి వస్తే ఉమ్మడిగా పోటీ చేస్తామని, లేకుంటే బలంగా ఉన్న చోట అభ్యర్థులను బరిలోకి దింపుతామని చెప్పారు. హైదరాబాద్ లో ఆయన ఇవాళ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులను కలుపుకోవడంలో వైఫల్యం చెందిందన్నారు. సమన్వయం చేసుకోవడంలో విఫలమైందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీల కలయికతోనే గెలిచిందని కాంగ్రెస్ పార్టీ మర్చిపోతున్నదని అసహనం వ్యక్తం చేశారు.. స్థానిక సంస్థల ఎన్నికలలో రేవంత్ పాలనపై ప్రజలే తీర్పు ఇస్తారని అన్నారు..

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు కాంగ్రెస్ కే**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నామని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై చర్చిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేయడాన్ని తాను స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి పోకడకు వెళ్లకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**ఎన్ కౌంటర్ పేరుతో హత్యలు**

మావోయిస్టులను ఎన్ కౌంటర్ పేరుతో చంపేస్తున్నారని, దీనిపై న్యాయ విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కూనంనేని కోరారు. కాగా, మావోయిస్టులను అంతం చేసేందుకు మార్చి నెలలో ముహూర్తం పెట్టారు. ముహూర్తాలు ఎవరు పెడతారు.. ఎందుకు పెడతారు ? రాజ్యాంగాన్ని కాలరాసే విధంగా మావోయిస్టులను మట్టుపెట్టడానికి ముహూర్తాలు పెట్టడం ఏమిటి ? మావోయిస్టులు సంఘ విద్రోహ కార్యక్రమాలు చేస్తున్నారు. సంఘవిద్రోహులేమో అసెంబ్లీలో, పార్లమెంట్లో ఉంటారు. ప్రజలకోసం పనిచేసే మావోయిస్టులను చంపేస్తారా?. అమిత్ షా హత్యలు చేస్తున్నట్టే.. అతనిపై విచారణ చెయ్యాలి' అని కూనంనేని పేర్కొన్నారు.

## కన్యకా పరమేశ్వరి డాక్యుమెంటరీ ఆవిష్కరణ



**టీ మీడియా, ఫిబ్రవరి 12,డిల్లీ :** కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు డిల్లీలోని తన కార్యాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చరిత్ర డాక్యుమెంటరీని విడుదల చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ ఆధ్వర్యంలో రూపొందించిన వాసవి అమ్మవారి డాక్యుమెంటరీని కేంద్రమంత్రి బుధవారం ఆవిష్కరించారు.అమ్మవారి చరిత్రని తన చేతుల మీదుగా విడుదల చేయడం చాలా ఆనందదాయకంగా ఉందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు అమ్మవారి చరిత్రను తిలకించి హర్షం వ్యక్తం చేశారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి చరిత్ర అహింస, స్త్రీల ఆత్మ గౌరవం వంటి విలువలకు నిదర్శనంగా నిలుస్తుంది ని పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.వాసవి కన్యకాపరమేశ్వరి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.వాసవి మాత కరుణాకటాక్షాలతో ప్రజలు సుఖశాంతులతో పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు గంటి హరీష్, పార్థసారధి, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయంలో డ్రైవర్ లెస్ వాహనాలు

### - ట్రయల్ రన్ సక్సెస్

**టీ మీడియా, ఫిబ్రవరి 12,అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా రాష్ట్ర సచివాలయంలో సాంకేతికత వినియోగాన్ని అధికారులు పెంచుతున్నారు. ఏపీ సచివాలయంలో డ్రైవర్ లెస్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వాహనాలను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులు రూపకల్పన చేసిన ఈ వాహనాలను ఉద్యోగులు, సందర్శకుల రాకపోకల కోసం ఉపయోగించనున్నారు. భవిష్యత్తులో మరిన్ని అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు.


**డ్రైవర్ రహిత వాహనాలు :** ఏపీ సచివాలయం ఆధునిక సాంకేతికతను సంతరించుకుంటోంది. డ్రైవర్ రహిత ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వాహనాలను ప్రయోగాత్మకంగా సచివాలయంలో పరీక్షించారు. ఐఐటీ హైదరాబాద్?కు చెందిన విద్యార్థులు రూపొందించిన ఈ వాహనాలను సచివాలయంలో వినియోగించాలని భావిస్తున్నారు. జీపీఎస్ టెక్నాలజీ ద్వారా సచివాలయంలో నిర్దేశించిన మార్గాల్లో ఈ వాహనాలు ప్రయాణించేలా ప్రోగ్రామింగ్ చేశారు.

**ట్రయల్ రన్ విజయవంతం**

ఈ తరహా రెండు వాహనాలను ప్రస్తుతం సచివాలయంలో ఉద్యోగులను, సందర్శకులను ప్రయాణించేందుకు వినియోగించనున్నారు. డ్రైవర్ లేకుండా నడుస్తున్న ఈ వాహనాల ట్రయల్ రన్ విజయవంతమైంది. సచివాలయానికి వచ్చే సిబ్బందిని, విజిటర్స్?ను వివిధ బ్లాక్?లకు తీసుకెళ్లేందుకు ఈ వాహనాలను వినియోగించనున్నారు. సచివాలయ ప్రాంగణంలోని మెయిన్ గేట్ నుంచి ఐదు బ్లాక్?లకు రాకపోకలు సాగించేలా ఈ డ్రైవర్ లెస్ వాహనాలకు ప్రోగ్రామింగ్ చేశారు.

## స్థానిక ఎన్నికలు వాయిదా పడే అవకాశం

### - రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాక నిర్వహించే అవకాశం



**టి మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్ బ్యూరో:** స్థానిక ఎన్నికలు మరోసారి వాయిదా పడే అవకాశం ఉంది. రాష్ట్రంలో మరోసారి కులగణన సర్వే చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో ఎన్నికలు ఆలస్యం కావచ్చని సమాచారం. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాక స్థానిక ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది.

**సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**


స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్లపై చర్చ జరుగింది. సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులకు రిజర్వేషన్లపై చర్చించనున్నట్లు సమాచారం. బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ సమర్పించిన నివేదికపై సమీక్షించనున్నట్లు తెలుస్తోంది.

**రిజర్వేషన్లపై కుట్రలు చేస్తే తిప్పి కొడతాం**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుందదని, శాసనసభలో బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించామని భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తామని వెల్లడించారు. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తామని, దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతామని, రాజకీయ లబ్ధి పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నామని అన్నారు.

## భగ్గుమంటున్న ఎండలు

### - రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్



**టి మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్రంలో వాతావరణం మారడంతో విద్యుత్ వినియోగంలోనూ గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వేసవి కాలం ప్రారంభం కాకముందే ఏకంగా ఫిబ్రవరి నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో విద్యుత్ డిమాండ్ పైపైకి దూసుకువెళుతోంది. ఈ నెల 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 15,804 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదైంది. గతేడాది మార్చిలో దాదాపు ఇదే స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. కానీ ప్రస్తుతం ఫిబ్రవరి నెలలోనే రికార్డు బ్రేక్ అయ్యింది.

**ఇబ్బంది పెడుతున్న ట్రిప్పింగ్?**

రాష్ట్రంలో విద్యుత్తు కనెక్షన్లు ఏటా లక్షల సంఖ్యలో పెరుగుతున్నాయి. వినియోగదారుల సంఖ్య కూడా అంతే మొత్తంలో పెరుగుతోంది. ఎలాంటి కోతలు పెట్టకుండా 24 గంటలు కరెంటు సరఫరా చేస్తున్నా, ట్రిప్పింగ్‌లు మాత్రం వినియోగదారులను కొంత ఇబ్బంది కలిగిస్తున్నాయి. వేసవి మొదలుకాగానే పలు ప్రాంతాలలో రోజూ ఒకటి రెండుసార్లు కరెంట్ పోతోందని ప్రజలు వాపోతున్నారు.

**ఏ సమయంలో ఎలా? :** శీతాకాలంలో ఉదయం 7 గంటల నుంచి 8 గంటల సమయంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ నమోదైంది. దీనికి నివాసాలలో చల్లటి నీటితో స్నానం చేయలేక ప్రజలు గీజర్లు వినియోగించడమే ప్రధాన కారణం. ప్రస్తుతం సాయంత్రం 6.40 గంటల నుంచి 7.40 గంటల మధ్య గరిష్ఠ డిమాండ్ నమోదైంది. నివాసాలు, వాణిజ్య కేంద్రాల్లో విద్యుత్ దీపాలు వెలిగించడం, ఫ్యాన్లు, ఏసీల వాడకంతో డిమాండ్ అధికంగా ఏర్పడుతోంది.సాధారణం కంటే 2 డిగ్రీలు ఎక్కువగా నమోదు : ప్రస్తుతం పగటిపూట 34 డిగ్రీల సాధారణ ఉష్ణోగ్రతలు ఉండగా రాత్రి 21 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. ఇది సాధారణంకంటే 2 డిగ్రీలు అధికంగా ఉంది. ఉక్కపోత కారణంగా ఇళ్లలో ఫ్యాన్లు, ఏసీల వాడకంతో కరెంటు వినియోగం అంతకంతకు పెరుగుతోంది.

ఈ వేసవిలో కేవలం గ్రేటర్ హైదరాబాద్ గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 5 వేల మెగావాట్లకుపైగా నమోదయ్యే అవకాశాలున్నాయి. ఎంత డిమాండ్ ఏర్పడినా కరెంటు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రతిరోజూ విద్యుత్ సబ్? స్టేషన్లలోని పవర్ ట్రాన్స్‌ఫార్మర్(పీటీఆర్)/ఫీడర్ల లోడ్‌లను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నాం. అవసరమైన చోట వెంటనే సామర్థ్యం పెంచి, ఇంటర్‌లింకింగ్ పనులను చేపడుతున్నాం" -ముషారఫ్ ఫరూఖీ, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ

# రంగరాజన్‌పై దాడి కేసు

### - 14 మంది అరెస్టు

### -రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు



**టి మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్ బ్యూరో:** చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు రంగరాజన్?పై దాడి ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తమ మాట వినకుంటే అపహరిస్తామని, పరిస్థితులు దారుణంగా ఉంటాయని రంగరాజన్?ను నిందితుడు వీర్ రాఘవ రెడ్డి బెదిరించినట్లు పోలీసులు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉండే పురోహితులే లక్ష్యంగా చేసుకుని చేసుకుని వీర్ రాఘవ రెడ్డి తిరుగుతున్నాడని, తన భావజాలాన్ని అంగీకరించని వారి అడ్డు తొలగించుకోవాలని ఫాలోవర్లతో ప్రతిజ్ఞ చేయించాడని రిమాండ్ రిపోర్ట్?లో పోలీసులు పేర్కొన్నారు. కాగా ఈ కేసులో ఇప్పటి వరకూ 14 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.మరో 8 మంది పరారీ : రెండు తెలుగు రాష్ట్రాల్లో కలకలం సృష్టించిన చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు రంగరాజన్?పై దాడి కేసులో మొయినాబాద్ పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. వీర్ రాఘవ రెడ్డితో పాటు మరో 13 మందిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు వీర్ రాఘవ రెడ్డి తూర్పు గోదావరికి చెందిన వాడు కాగా నిజామాబాద్?కి చెందిన నాగనపల్లి సాయన్న, ఖమ్మంకి చెందిన భూక్యా గోపాల్ రావు, భూక్యా శ్రీను, అంకోలు శిరీష, బేబి రాణిలను ఈ నెల 8న అరెస్ట్ చేశారు.

తాజాగా శ్రీకాకుళంలో ఐదుగురు, వరంగల్?లో ఒకరు, భద్రాచలంలో మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్?కి తరలించారు. నిందితుల నుంచి దాడి చేసేందుకు వెళ్ళిన రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు వీర్ రాఘవ రెడ్డిపై అబిడ్స్?లో లైంగిక వేధింపుల కేసు, బంజారాహిల్స్, గోల్కొండ పీఎస్?లలో సైతం కేసులు ఉన్నట్లు గుర్తించారు. మరో 8 మంది పరారీలో ఉన్నట్లు తెలిపారు. కాగా నిందితుల రిమాండ్ రిపోర్టులో పోలీసులు పలు కీలక అంశాలు పొందుపరిచారు.గోల్డెన్ టెంపుల్?లో ప్రత్యేక సమావేశాలు : తూర్పు గోదావరి జిల్లా అనపర్తి కొప్పవరానికి చెందిన వీర్ రాఘవ రెడ్డి మణికొండ పంచవటి కాలనీలో నివాసం ఉంటూ సంగీతం మాస్టర్?గా పని చేస్తున్నాడు. 2014లో ఆంధ్ర అసోసియేషన్ ఫర్ తెలంగాణ, ఆంధ్రా పీపుల్ పేరుతో సంఘాన్ని ఏర్పాటు చేశాడు. మూసాపేట్?లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ చేయించాడు. హిందూ ధర్మాన్ని ఇతర మతాలు నాశనం చేస్తున్నాయని, కోర్టులు పోలీసులు దీనిపై పని చేయట్లేదని, ఇందుకోసం ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేయాలనుకున్నట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. రామ రాజ్య స్థాపనకు దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ ముఖ్యమని తెలిపినట్లు పేర్కొన్నారు. తనకు తాను ముక్కంటి అవతారంగా ప్రచారం చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఫేస్‌బుక్ పేజ్, యూట్యూబ్ ఛానెల్లు ప్రారంభించి భగవద్గీత శ్లోకాలు చెప్తూ కొందరు ఫాలోవర్లను సంపాదించుకున్నట్లు రిమాండ్ రిపోర్ట్?లో పోలీసులు పేర్కొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో రామ దండును తయారు చేసేందుకు వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ప్రచారం చేశాడని పోలీసులు వెల్లడించారు. రామ దండుకు విరాళాలు సేకరించేందుకు కోసలేంద్ర ట్రస్ట్ పేరుతో ఎన్జీవో ఏర్పాటు చేసి, భార్యను ఛైర్మన్?గా పెట్టి తాను అధ్యక్షుడుగా ఉన్నాడన్నారు. తనకు పరిచయం ఉన్న ఉత్తర్ ప్రదేశ్?కి చెందిన శ్యామ్ అనే వ్యక్తి సాయంతో రామరాజ్యం వెబ్?సైట్?ను తయారు చేయించాడని పోలీసులు రిమాండ్ రిపోర్ట్?లో తెలిపారు. గతంలో మణికొండ గోల్డెన్ టెంపుల్?లో ప్రత్యేక సమావేశాలు వీర్ రాఘవ రెడ్డి ఏర్పాటు చేశాడని, రాజ్యాగంలో ఆర్టికల్ 25, 30 గురించి ప్రసంగాలు ఇచ్చినట్లు తెలిపారు.

**దాడి వీడియోలు ఫేస్?బుక్‌లో ప్లోడ్**

రామ దండుకు మనుషులను రిక్రూట్ చేసే విషయమై తొలిసారి రాఘవేందర్ అనే వ్యక్తి సాయంతో చిలుకూరి బాలాజీ అర్చకులు రంగరాజన్?ను వీర్ రాఘవ రెడ్డిని కలవగా ఆయన స్పందించలేదని రిమాండ్ రిపోర్ట్?లో పోలీసులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 1నుంచి డిసెంబర్ 31లోపు తన సైన్యంలో చేరిన వారికి నెలకు 20వేల జీతం ఇస్తానని వీర్ రాఘవ రెడ్డి ప్రచారం చేసినట్లు తెలిపారు. ఈ ప్రకటనతో 21 మంది ఆయన్ని కలిసి సైన్యంలో చేరానని తెలిపారు. వీరంతా గత నెల 25న ఆంధ్రప్రదేశ్ పెనుగొండలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు రిమాండ్ రిపోర్ట్?లో పేర్కొన్నారు. అక్కడ తాము చేయాల్సిన పనిపై ప్రమాణం చేయించాడని తెలిపారు. అనంతరం ఈ నెల 4న వీర్ రాఘవ రెడ్డి స్నేహితుడు న్యాయవాది అయిన దామోదర్ రెడ్డి సహాయంతో కాప్రా దమ్మాయిగూడలోని ఉదయ్ రెడ్డి అనే వ్యక్తి నివాసంలో నిందితులు అంతా సమావేశం అయ్యారన్నారు.అక్కడ రంగరాజన్ వద్దకు వెళ్లే విషయమై మాట్లాడుకున్నట్లు పేర్కొన్నారు. నిందితులకు తలో రెండు వేలు ఇచ్చిన యూనిఫామ్ కుట్టించుకున్న తర్వాత ఈ నెల 6న మరోసారి అదే ప్రదేశంలో కలిసి ఫోటోలు దిగి సామాజిక మాధ్యమాల్లో పెట్టినట్లు తెలిపారు. ప్లాన్ ప్రకారం ఈ నెల 7న ఉదయం 8గంటల సమయంలో రంగరాజన్ ఇంటికి మూడు కార్లలో వెళ్లారు. వారిని చూసిన రంగరాజన్, స్నానానికి వెళ్లి వచ్చిన తర్వాత మాట్లాడతానని చెప్పినా వినకుండా దాడికి పాల్పడ్డారని రిమాండ్ రిపోర్ట్?లో పేర్కొన్నారు. తాము చెప్పినట్లు వినకపోతే ఇక్కడి నుంచి తీసుకెళ్తామని, పరిస్థితులు దారుణంగా ఉంటాయని బెదిరించారన్నారు. దాడి చేసి వీడియోలను ఫేస్ బుక్ పేజ్?లో అప్లోడ్ చేశారని రిమాండ్ రిపోర్ట్?లో పేర్కొన్నారు.దాడి కేసులో పరారీలో ఉన్న మరో 8 మంది కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు రేపు వీర్ రాఘవ రెడ్డి కస్టడీ పిటిషన్?పై కోర్టులో వాదనలు జరిగే అవకాశం ఉంది.



## మండెమెలిగే.. మేడారం వెలిగే

### - ఘనంగా శుద్ధి పండుగ

### - తరలివస్తున్న భక్తులు

**టి మీడియా, ఫిబ్రవరి 12,తాడ్వాయి :**మేడారం, కన్నెపల్లి లల్లో బుధవారం మండెమెలిగే పండుగను సమ్మక్క-సారలమ్మ పూజారులు ఘనంగా నిర్వహించారు. మొదటగా సమ్మక్క పూజా మందిరంలో తల్లి గద్దెను, పూజా సామగ్రిని పూజారులు సిద్ధబోయిన మునీందర్, కృష్ణయ్య శుద్ధి చేశారు. అనంతరం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారుల కుటుంబాలకు చెందిన ఆడపడుచులు తల్లి గద్దెకు అలుకుపూతలు నిర్వహించి, ముగ్గులతో అలంకరించారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం డోలివాయిద్యాల నడుమ గ్రామంలోని బొడ్రాయి, పోచమ్మ గుళ్లకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి ప్రధాన పూజారి సిద్ధబోయిన నితిన్ ఇంటి నుంచి మామిడి తోరణాలు, పసుపు, కుంకుమలు తీసుకుని గ్రామ శివారుకు చేరుకున్నారు. బూరుగు కర్రలతో రెండు ప్రధాన రహదారులకు ఇరువైపులా మామిడి తోరణాలు, ఆనపకాయ బుర్రతో పాటు కోడిపిల్లను కట్టి ఎలాంటి దుష్టశక్తులు గ్రామంలోకి రాకుండా కట్టు వేశారు. ధ్వజ స్తంభాల వద్ద కల్లు, సాకను ఆరబోశారు. అక్కడి నుంచి సమ్మక్క పూజా మందిరానికి చేరుకుని నైవేద్యం సమర్పించారు. మండెమెలిగే పండుగతో మినీ జాతర ప్రారంభమైనట్లు పూజారులు సంకేతాలు ఇస్తారు. అదేవిధంగా కన్నెపల్లిలోని సారలమ్మ దేవాలయం లో పూజారి కాక సారయ్య అమ్మవారి పూజా సామగ్రిని, పూజామందిరాన్ని నీటితో కడిగి శుభ్రం చేశారు. తల్లి అడెరాలను శుద్ధి చేసి అలంకరించారు. బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి, అడేరాలకు చీరె, సారె, పసుపు, కుంకుమ సమర్పించారు. పూజామందిరాన్ని పూలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన మునిందర్, కొక్కర కృష్ణయ్య, మల్లెల సత్యం, బొక్కన్న, లక్ష్మయ్య, సిద్ధబోయిన స్వామి, వసంతరావు, నర్సింగరావు, జనార్ధన్, మేడారం అభ్యుదయ సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన భోజా రావు, మహేష్, వంశీ, సిద్ధబోన అరుణ్, అనిల్, సిద్ధబోయిన పాపారావు, సందీప్ దోబె నాగేష్, కొక్కెర రమేష్, రానా రమేష్, సిద్ధబోయిన సురేందర్, పూర్ణచందర్, పీరిల వెంకన్న, వట్టం సమ్మయ్య, సారలమ్మ పూజారులు కాక సారయ్య, కాక కిరణ్, అమృత, కనకమ్మ, కాక వెంకటేశ్వర్లు, భుజంగరావు, సోలం వెంకటేశ్వర్లు, చేల సత్యం ఎల్ఐసి హన్మకొండ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.